www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 24 డిసెంబర్ 2025

5

కోనసీమ

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత


చెక్కులను అందజేస్తున్న ఎంపీ హరీష్

ప్రజాశక్తి - అమలాపురం

వైద్యం ఖర్చుల నిమిత్తం సిఎం సహాయనిధి నుంచి వచ్చిన చెక్కులను అమలాపురం ఎంపీ హరీష్ మాధుర్ పట్టణంలోని ఆయన కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ హరీష్ మాట్లాడుతూ పేదలను ఆదుకోవడానికి సిఎం చంద్రబాబు ముందుంటారని తెలిపారు. ఆరుగురు లబ్ధిదారులకు కలిపి రూ 2,99,368 చెక్కులను అందజేసినట్లు తెలిపారు. తమకు సాయం అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికి డిమాండ్

- సిఐటియు ఆధ్వర్యంలో 104 ఉద్యోగుల ధర్నా
- కలెక్టరేట్ ఎఒకు వినతిపత్రం అందజేత

ధర్నా నిర్వహిస్తున్న 104 ఉద్యోగులు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మంగళవారం 104 ఉద్యోగుల తమ సమస్యలు పరిష్కరించాలని ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ధర్నా చేశారు. ఎపి 104 ఎంఎంయు ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.దుర్గాప్రసాద్, నూకల బలరాం మాట్లాడుతూ భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేస్తోందన్నారు. ఉద్యోగులకు సమస్యలు పెరిగిపోయాయని ఎన్నిసార్లు యాజమాన్యాన్ని కలిసి సమస్యలు పరిష్కారం కోసం ప్రయత్నం చేసిన ఫలితంలేదన్నారు. తప్పని పరిస్థితుల్లో 104 ఉద్యోగులు రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి వచ్చింది. డిసెంబర్ 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ముందస్తు నోటీసులు జారీ చేసి వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేస్తున్న ఉద్యోగులకి సిఐటియు తరుపున విఫ్లవ అభినందనలు తెలియజేశారు. 104 సమస్యలు పరిష్కారం కాకపోతే మరింత ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికైనా యాజమాన్యం వీరి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ అధికారులు కల్పించుకుని వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. భవ్య యాజమాన్యం అక్రమంగా తగ్గించిన వేతనాలు సవరించి పూర్తి వేతనాలను చెల్లించాలని దానితో పాటుగా ప్రభుత్వం కూడా జీతాలు పెంచే ఆలోచన చేయాలని కోరారు. తొలగించిన క్యాజువల్ లీవులు పునరుద్దరించాలని అన్ని ప్రభుత్వ సెలవులు 104 ఉద్యోగులకి కూడా వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవ్య యాజమాన్యం 104 మీద చేస్తున్న చర్యల మీద ప్రశ్నించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీద అక్రమ సస్పెన్షన్ రద్దు చేయాలన్నారు. తొలగించిన బఫర్ సిబ్బందిని తిరిగి నియమించి ఉద్యోగుల మీద పని ఒత్తిడి తగ్గించాలన్నారు. ఇప్పుడున్న పూల్ విధానం సరైనది కాదన్నారు. పునరాలోచన చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 104 లో పని చేస్తూ 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న డ్రైవర్లకు స్కిల్ అమలకి చర్యలు తీసుకోవాలన్నారు. 104 ఉద్యోగులకు నియామక పత్రాలు 7 నెలలు పూర్తయిన ఇప్పటి వరకు భవ్య యాజమాన్యం అందజేయలేదన్నారు. వెంటనే ఏర్పాటు చేయాలని, 104 డేటా ఎంట్రీ ఆపరేటర్‌కి ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ జిఒ నెంబర్ 7 ప్రకారం 18,500 వేతనాలు ఇవ్వాలన్నారు. అవి అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలనీ కోరారు. ఉద్యోగులకి జీతభత్యాలు వివరాలు తెలిపే ప్లే స్లిప్పులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు మందులు 104 వాహనంలో తగినన్ని సరఫరా చేయాలన్నారు. డిఇఒతో మెడిసిన్ ఇప్పించే పద్ధతిని నిలుపుదల చేసి ఫార్మాసిస్ట్ ల చేత మందులు సరఫరా చేయాలన్నారు. పాత యాజమాన్యం అరబిందో చెల్లించవలసిన బకాయి జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధర్నా అనంతరం కలెక్టరేట్‌లో ఎఒకు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో 104 ఉద్యోగుల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నక్క రుద్రప్రసాద్, మల్లవరపు జగజీవన్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వనచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి ఆనందరావు ఉద్యోగులు పాల్గొన్నారు.

విజేతలతో నిర్వాహకులు

ముగిసిన రాష్ట్ర స్థాయి చెకుముకి సంబరాలు

శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి
ముగింపు సభలో పిడిఎఫ్ ఎంఎల్‌సి గోపిమూర్తి

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

మూడు రోజుల పాటు జెవివి ఆధ్వర్యంలో జెఎన్‌టియుకెలో జరుగుతున్న జెవివి చెకుముకి సంబరాలు మంగళవారంతో ముగిశాయి. జెవివి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు అధ్యక్షతన మంగళవారం ముగింపు సభ జరిగింది. ఈ సభకు పిడిఎఫ్ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. శాస్త్రీయ దృక్పథంతో ఆలోచిస్తేనే సమాజంలోని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణరావు మాట్లాడుతూ శాస్త్రీయ సమాజ ఏర్పాటే లక్ష్యంగా 38 ఏళ్లుగా జెవివి కృషి చేస్తుందన్నారు. మూఢవిశ్వాసాల నిర్మూలన, పర్యావరణ పరిరక్షణ, అందరికీ విద్య, నాణ్యమైన వైద్యం కోసం కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని వివరించారు. జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. సైన్స్ పట్ల, ప్రయోగాల పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు జెవివి కృషి చేస్తుందన్నారు. విద్యార్థుల్లో ప్రయోగాల పట్ల ఆసక్తిని రేకెత్తించేందుకు యురేకా సైన్స్ ప్రయోగాల పోటీలు వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ మాట్లాడుతూ పెద్దలు మూఢనమ్మకాలను దూరంగా ఉంచాలన్నారు. సత్యా స్కాన్ అధినేత కాదా వెంకటరమణ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ దృష్ట్యా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పెద్దలనుకోరారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో చెకుముకి సంబరాల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, కాకినాడ సిపోర్ట్ సిఇఒ ఎం.మురళీధర్, కోరమండల్ ఇంటర్నేషనల్ ప్రయివేట్ లిమిటెడ్ ప్రతినిధి వంశీకృష్ణ, చెకుముకి కన్వీనర్ కెఎంఎంఆర్.ప్రసాద్, యుటిఎఫ్ నాయకులు ప్రభాకర్ వర్మ, జెవివి రాష్ట్ర నాయకులు జిఎస్‌హెచ్.వర్మ, జి.మురళీధర్, కె.త్రిమూర్తులురెడ్డి, కె.శ్రీనివాస్, జి.నిర్మల, జెవివి జిల్లా నాయకులు వి.శ్రీరామారావు, వి.సత్యనారాయణరెడ్డి, మేకా సుబ్బారావు, దాడి పద్మనాభం, పద్మావతి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ విజేతలను ప్రకటించారు. రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ పాఠశాల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ఎపిజె అబ్దుల్ కలాం మెమోరియల్ మున్సిపల్ స్కూల్ ప్రథమ స్థానంలో నిలవగా, శ్రీ నరసింహ గవర్నమెంట్ హైస్కూల్ (గుంటూరు) ద్వితీయ, జెడిపిహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్ బుదిరెడ్డిపల్లి(శ్రీసత్య సాయి) తృతీయ స్థానంలో నిలిచాయి. అదేవిధంగా ప్రయివేటు పాఠశాలల విభాగంలో కర్నూలు జిల్లాకు చెందిన ది ఎతెన్స్ స్కూల్ (కర్నూలు) ప్రథమ స్థానం, శ్రీ సాయి విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ (వైఎస్ఆర్ కడప) ద్వితీయ, ఆదిత్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ (కాకినాడ) తృతీయ స్థానాలు సాధించాయి.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం: ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. సఖినేటిపల్లి మండలంలో అమరజీవి జలధార పథకంలో భాగంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్‌లకు మంగళవారం ఆయన భూమి పూజ చేశారు. అంతర్వేది దేవస్థానం కాన్‌షాబ్ పేట వద్ద 40 వేల లీటర్లు, కేశవ దాసుపాలెం గ్రామంలో సెంటర్ సాయిబాబా గుడి వద్ద 30 వేల లీటర్లు, మెండు పాలెం పెద్దింట్లమ్మ గుడి వద్ద 40 వేల లీటర్లు సామర్థ్యం గల ట్యాంకులను నిర్మించేందుకు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్, టిడిపి ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్యతో కలసి భూమి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తీర ప్రాంత గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకొంటున్నానని అన్నారు. పరిశుభ్రమైన తాగునీటిని లక్ష్యంగా చర్యలు చేపట్టామన్నారు. గొల్లపల్లి అమూల్య మాట్లాడు తూ ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ మాట్లాడుతూ కషితో నియోజవర్గంలో ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య తొలిగేందుకు వాటర్ ట్యాంకుల నిర్మాణాలను ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వీరా మల్లిబాబు, రాష్ట్ర మార్కెట్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెదకావు, నాయకులు సాయిబాబు రాజు, కోటిపల్లి రత్నమాల, పప్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్‌ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

విజేతలకు అభినందన

ప్రజాశక్తి - మామిడికుదురు

నగరం శ్రీ గీతాంజలి స్కూల్ విద్యార్థులు కరాటే పోటీల్లో పతకాలు సాధించారు. విద్యార్థులు బొక్కా పార్థివ్, బొక్కా దర్శిణి, గాజీ హైదర్, అదే పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రస్తుతం తాటిపాక శ్రీ చైతన్యస్కూల్ విద్యార్థి కడిమి లక్కీ వీరేంద్ర సాయి ఇటీవల సామర్లకోట లో జరిగిన పోటీల్లో పతకాలు సాధించారని గీతాంజలి యజమాన్యం తెలిపింది. మంగళవారం విజేతలకు, కరాటే కోచ్ మట్టా శ్రీను, తల్లిదండ్రులు స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపింది.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - మామిడికుదురు

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన పిఆర్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఎరుబండి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిలర్ మట్టా శ్రీనివాసరావు తెలిపారు. మండలం నుంచి నూతనంగా నియమితులైన వీరిని మండల పిఆర్‌టియు ప్రతినిధులు మంగళవారం అభినందించి సత్కరించారు. ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను సంఘం దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తామన్నారు.

పిఎస్‌లో డిఎస్‌పి తనిఖీలు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీమోహన్ సఖినేటిపల్లి పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కి విచ్చేసిన ఆయనకు ఎస్ఐ దుర్గా శ్రీనివాస్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. వార్షిక తనిఖీలలో భాగంగా సఖినేటిపల్లి పిఎస్‌కి విచ్చేసినట్లు డిఎస్‌పి తెలిపారు.

కార్టూ'నిజం'



ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

మామిడికుదురులో వరి నారు పై దీప్తి విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో జాతీయ రైతు దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంర్భంగా పలువురు రైతులను సత్కరించారు.

మామిడికుదురు: మామిడికుదురు దీప్తి స్కూల్ విద్యార్థులు జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పరిధిలోని పంట పొలాల సందర్శించి,అక్కడ రైతులను కలుసుకుని వారికి ఫలములను అందించి రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కరస్పాండెంట్ డివివి.సత్యనారాయణ పర్యవేక్షణలో హెచ్ఎం యక్కలదేవర నాగన్నబాబు ఆధ్వర్యంలో రైతులకు పరిచయం చేశారు. నారుమడులు తీసి, తిరిగి వాటిని పొలంలో ఎలా నాటాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. **కపిలేశ్వరపురం, మండపేట:** మండపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో జాతీయరైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నలుగురు రైతులు పిల్లి అప్పన్న, వాసిరెడ్డి బాబురావు, పర్వతిన వీర వెంకట సత్యనారాయణ చౌదరి, చిట్టూరి శ్రీనులకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ ఈ దేశంలో 80 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంలో ఆధార పడి జీవిస్తున్నారని, ప్రతినిత్యం ప్రజల కోసం స్వార్థం లేకుండా పంటలు పండించి ప్రజలకు అందజేసే ఏకైక వ్యక్తి ఒక్క రైతు మాత్రమేనని కొనియాడారు. రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకుండా నష్టపోతున్నాడన్నారు. దళారీలు, వ్యాపార వర్గాలు నిర్ణయించిన రేట్లుకు అమ్ముకోవలసిన పరిస్థితి ఉందన్నారు. రైతుకు సంబంధించిన ఎరువులు, విత్తనాలు, ఇన్పుట్ సబ్సిడీలు ఇవ్వడం లేదని ప్రభుత్వాలు తక్షణమే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యం వల్ల అనేక మంది రైతులు నష్టపోతున్నారని, వ్యవసాయ భూములు అమ్ముకొని పట్టణాలకు వలసలు పోతున్నారని, బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు కట్టలేక, దళారీలు, వ్యాపార సంస్థలు దగ్గర తీసుకొని ఉన్న అప్పులు తీర్చలేక ఆత్మ హత్యలు చేసుకొని కుటుంబ సభ్యులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని గత కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఈ దేశంలోని రైతు రుణాలు రూ.72 వేల కోట్లు మాఫీ చేసి రైతులకు రుణవిముక్తి కలిగించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. ఒక పారిశ్రామిక వేత్తకు రూ.వేల కోట్ల రూపాయలు మాఫీ చేసిన నేటి ప్రభుత్వాలు, రైతుల పట్ల ఉదాసీన వైఖరినీ అవలంబిస్తూ రైతులను తీవ్రంగా మోసగిస్తున్నాయని ఆరోపించారు. తక్షణం రైతుల అప్పులను మాఫీ చేసి రైతుకు అండగా నిలిచిన నాడే ప్రభుత్వాలు ఇచ్చేది నిజమైన సహాయమన్నారు. అనంతరం రైతులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పాడిశెట్టి సత్యనారాయణ, రైతు ప్రతినిధులు గంద్రోతుల రామచంద్రరావు, మాదాసు సత్తిబాబు, అలమండ సూరిబాబు, గోమాడ శ్రీను, ఎ.వెంకటేశ్, కాకి సూరిబాబు, పెద్దిరెడ్డి మురళీ, బి.కేశవరావు, తదితరులు, పాల్గొన్నారు. **రామచంద్రపురం:** జాతీయ రైతు దినోత్సవ సందర్భంగా రైతులందరికీ మంత్రి వాసంశెట్టి సుభాష్ శుభాకాంక్షలు తెలిపారు. రైతుల శ్రమే రాష్ట్ర అభివృద్ధికి పునాదన్నారు. ఆరుగాలం శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న రైతులకు దేశం రుణపడి ఉందన్నారు. అన్నదాత కష్టం, కృషి వెలకట్టలేని వని. వారి జీవన ప్రమాణాలు మెరుగు పడేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వ్యాఖ్యానించారు. విత్తనం నుంచి పంట చేతికి వచ్చే వరకు ప్రతి అడుగులో శ్రమించే రైతుల త్యాగం గొప్పదన్నారు. రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నామని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల శ్రమకు తగిన గౌరవం, పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే ప్రభుత్వం బాధ్యత అని వివరించారు. రైతాంగం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, పంటలు మంచి లాభదాయకంగా కొనసాగాలని రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మండలం లోని హసన్‌బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన గ్రామ ఉద్యానవన శాఖ నిర్వహణ లో జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు, కౌలు రైతుల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన గ్రామ పెద్దలు రైతులు చింతపల్లి వీరభద్రరావు, చోడిశెట్టి వీరభద్రరావు, కౌలు రైతు రమణ తదితరులను సర్పంచ్ సత్కరించి వారికి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండపేటలో రైతులను సత్కరిస్తున్న కామన ప్రభాకరరావు

'అక్షయ' సేవలు అభినందనీయం

సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న సంస్థ సభ్యులు

ప్రజాశక్తి - రావులపాలెం

అక్షయ సేవా సంస్థ సేవలు అభినందనీయమని శ్యామ్ జాదూగర్ పేర్కొన్నారు. మంగళవారం ఊబలంక ఫంక్షన్ హాల్లో జరిగిన అక్షయ సేవా సంస్థ వార్షికోత్సవ వేడుకలకు శ్యామ్ జాదూగర్, ఎవిఆర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ అల్లం వరప్రసాద్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అక్షయ సేవా సంస్థ ఏర్పాటు చేసిన రెండేళ్లలో అనేక సేవాకార్యక్రమాలను కొత్తపేట నియోజకవర్గ వర్గమే కాకుండా పలునియోజకవర్గాల్లో నిర్వహిస్తున్నారన్నారు. ఈసేవలు మరింత విస్తృతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం పేదలకు, వృద్ధులకు, అంధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే రావులపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు అక్షయ సేవా సంస్థ ద్వారా అందజేశారు. అనంతరం కార్యక్రమంలోపాల్గొన్న ప్రతీ ఒక్కరికి భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు, మదర్ థెరిసా ఆశ్రమం ఫౌండర్ దిడ్ల కిషోర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

చిన్నారులకు పోలియో చుక్కలు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట పిహెచ్‌సిలో ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ చిన్నారులకు మంగళవారం పోలియో చుక్కలు వేశారు. ఆయన మాట్లాడుతూ 0 నుంచి ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పిహెచ్‌సి పరిధిలో 16 బూత్‌లు ,ఒక మొబైల్ యూనిట్, ట్రాన్సిట్ బస్టాండ్‌లలో 2424 మంది పిల్లలకు గాను, 2367 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశామని వైద్యాధికారులు డాక్టర్ కెఎన్.శ్రీనివాస్, డాక్టర్ వి.గౌతమి తెలిపారు. మిగిలిన వారికి ఇంటింటకీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నాగాబత్తుల శాంతాకుమారి, సుబ్బారావు, ఎఎంసి వైస్ ఛైర్మన్ కొర్లపాటి ఢిల్లీ, సుంకర బాలాజీ, కొర్లపాటి గోపి, ఎం.తాతాజీ, పిహెచ్‌సి హెల్త్ సూపర్‌వైజర్ రాధా నరసింహం, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

పాపయ్య కాలనీలో అధికారుల పరిశీలన

వివరాలు సేకరిస్తున్న ఎన్విరాన్మెంట్ అధికారులు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని పాపయ్య కాలనీని మంగళవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఎమ్.బి.ఎస్.శంకర్రావు, ఎఇ శ్రీ ఫణీత మంగళవారం పరిశీలించారు. రైస్ మిల్లుల కాలుష్యంతో నిత్యం అనేక ఇబ్బందులు పడుతున్నామని, శ్వాసకోశ వ్యాధులు,చర్మ వ్యాధులతో బాధపడు తున్నామని ఇటీవల కాలనీవాసులు ఫిర్యాదుచేశారు. దీనిపై పరిశీలనకు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కాలనీ వాసులతో మాట్లాడి వారి ఇబ్బందు లన్నీ తెలుసు కున్నారు. పలు గృహాలకు వెళ్లి కాలుష్యం వల్ల పేకుపోయిన దుమ్మును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. శ్వాస కోశ వ్యాధులు, చర్మ వ్యాధులతో బాధపడుతున్నామని స్థానికులు అధికారులు వివరించారు. తమకు న్యాయం చేయాలని కాలనీవాసులు అధికా రులను కోరారు. సానుకూలంగా స్పందించిన ఎన్విరాన్మెంట్ అధికార బృందం మొత్తం అన్ని అంశాలు పరిశీలించామని, ఉన్నతాధికా రులకు ప్రస్తుత పరిస్థితిని నివేదిక రూపంలో అందజేస్తామని వారు తెలిపారు.

సొసైటీలో అందుబాటులో ఎరువులు

నగరం పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్

ఈలి శ్రీనివాస్

ప్రజాశక్తి-మామిడికుదురు

నగరం పిఎసిఎస్ (మామిడికుదురు) ద్వారా రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని సొసైటీ చైర్మన్ ఈలి శ్రీనివాసరావు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ రైతుల అవసరాల మేరకు యూరియా, డిఎపి, ఎరువులు స్టాక్ సిద్ధంగా ఉందన్నారు. ఎరువుల కొరత లేదని, ఎరువుల విషయంలో రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సత్యనారాయణ సూచనల మేరకు ఎప్పటికప్పుడు ఎరు వులు ఆర్డర్ చేసి దిగుమతి చేసుకుంటు న్నామన్నారు. అలాగే పశువుల దాణా కూడా అందు బాటులో ఉంచుతున్నామని అన్నారు. సొసైటీలో రూ.3 లక్షల వరకు పంట రుణం తీసుకుని సకాలం లో చెల్లించిన 104 మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 3 శాతం వడ్డీ రాయితీకి సంబంధించి రూ. 2,85,000 వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మట్టా సత్తిబాబు, కాకి శ్రీనివాస్, సిఇఒ అడబాల పెద్దిరాజు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలతో అధిక దిగుబడి

ముమ్మిడివరం లో నారు మడులను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రబీ సీజన్‌లో సాగులో మేలైన ఎరువుల యజమాన్య పద్ధతులు పాటించడమే కాకుండా, సస్య రక్షణ చర్యలు అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త, ఏరువాక జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ ఎం.నందకిషోర్ పేర్కొన్నారు. మండలంలో పలు చోట్ల మంగళవారం ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విద్యాలయం పరిశోధన కేంద్ర బృందం నారుమడులను పరిశీలించింది. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేసింది. రబీ సీజన్ లో పంటనాశించే జింక్ ధాతు లోపం నివారణకు జింక్ సల్ఫేట్ 2 గ్రాములు. లీటరు నీటిలో కలిపి పైరు పై వారంలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. సస్య రక్షణకు కాండం తొలిచే పురుగు నివారణకు విత్తిన వారం పది రోజులకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు నారుమడిలో నీరు పలుచగా ఉంచి చల్లాలన్నారు. లేదా మోనోక్రోటోపాస్ విత్తిన పది, పదిహేడు రోజులకు పిచికారీ చేయాలన్నారు. కలుపు నివారణకు నారుమడిలో గడ్డి జాతి, వెడల్పుకు నివారణకు బిస్ బైరిబాకు సోడియం ఎకరాకు 100 ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 15 లేదా 20 రోజులకు చల్లాలన్నారు. ఈ విధానాలు పాటించడం ద్వారా నారుమడులను కాపాడుకుని అధిక దిగుబడులు సాధించవచ్చునని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ఇరుసుమండ మురుగుకాలువలో ప్రొక్లెయిన్‌తో చెత్త తొలగింపు

ప్రజాశక్తి - అంబాజీపేట

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని సర్పంచ్ అక్కిశెట్టి నాగమణి పెద్ద అన్నారు. స్వచ్ఛతకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇరుసుమండలో జగ్గన్నతోట వద్ద గల రెవెన్యూ మురుగు కాలవలో చెత్త పేరుకుపోయి మురుగునీరు దిగకపో వడంతో ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ చొరవతో మంగళవారం ప్రొక్లెయిన్‌తో పూడిక తొలగించి మురుగునీరు అప్పల కౌశిక్ లో కలిసే ఏర్పాట్లు చేశామని సర్పంచ్ తెలిపారు. జగ్గన్నతోటలో సంక్రాంతి సందర్భంగా ప్రభల తీర్థం నేపథ్యంలో వేల సంఖ్యలో వచ్చే ప్రజలకు అసౌకర్యం కలగ కుండా స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పాల లారీ ఢీకొని యువకుడు మృతి

ప్రజాశక్తి - రాజానగరం

పాల లారీ ఢీ కొని యువకుడు మృతి చెందారు. ఈ ఘటన రాజానగరం మండలం జీఎస్ఎల్ మెడికల్ కళాశాల చెంతనున్న పెట్రోల్ బంకు వద్ద మంగళవారం జరిగింది. అనకాపల్లి జిల్లా సమిశ్రగామాపాలెం మండలం పెదపాడుకు చెందిన పైలా సత్యసాయిఅప్పలస్వామి(22) బైక్‌పై రాజమహేంద్రవరంవైపు వెళ్తున్నారు. సాయి పెట్రోల్ బంకు సమీపానికి చేరుకునే సరికి వెనుక నుంచిలారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో అతని తల భాగం నుజ్జునుజ్జు అయింది. దీంతో సత్యసాయి అక్కడికక్కడే మృతి చెందారు. ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చోరీ కేసులో ఐదుగురు మహిళల అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

జ్యూయలరీ దుకాణంలో వెండి ఆభరణాలు చోరీ చేసిన ఐదుగురు మహిళలను పోలీసులు అరెస్ట్ చేశారు. సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ మంగళవారం వివరాలను వెల్లడించారు. ఈ నెల 9న స్థానిక గోకవరం రోడ్డులోని శ్రీ కార్తికేయ జ్యూయలరీ షాపులో 8 మంది మహిళలు కస్టమర్లుగా వచ్చి షాపులో 8 జతల 350 గ్రాముల వెండి పట్టీలను చోరీ చేశారు. షాపు యజమాని కర్రి శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు చోరీ ముఠాలోని ఐదుగురు మహిళా దొంగలను అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారన్నారు. బంగారు, వెండి, బట్టల షాపు యజమానులు మహిళా ముఠా సభ్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దుకాణాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవాలన్నారు.

సారా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక గోకవరం రోడ్డులోని పోలవరం కాలువ వద్ద మంగళవారం సారా తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్ఐ రఘునాథరావు తెలిపిన వివరాల ప్రకారం...కాట్రావులపల్లి గ్రామానికి చెందిన తోట మణిస్వామిని 20 లీటర్ల సారాతో పట్టుకున్నారు. అతని వద్ద మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నిందితులతో ఎస్ఐ

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి - కె.గంగవరం

కె.గంగవరం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులకు అరెస్టు చేసి వారు వద్ద నుంచి 180 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సోమేంద్ర మంగళవారం తెలిపారు. గంజాయి రవాణాపై అందిన సమాచారం మేరకు కోటిపల్లి ఏటిగట్టు వద్ద అనుమానాస్పదం గా ఉన్న బ్రహ్మపురికి చెందిన మేడా కుమారస్వామి, యానాంకు చెందిన మల్లాడి వెంకట కార్తీక్‌లను అదుపులోనికి తీసుకున్నామని ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నుండి గంజాయి, మోటార్ సైకిల్, రూ.2500 నగదు స్వాధీనం చేసుకుని నిందితులను కోర్టుకు తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

వివరాలు వెల్లడిస్తున్న సిఐ

హత్యకేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - రాజోలు

ఒక హత్య కేసులో పరారీలో ఉన్న నిందితులను ఏడేళ్ల అనంతరం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈకేసుకు సంబంధించిన వివరాలను రాజోలు సిఐ టివి.నరేష్‌కుమార్ మంగళవారం రాజోలు సర్కిల్ పోలీసు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. 2018 ఏప్రిల్ 5 వ తేదీ రాత్రి పొదలాడలో మద్యం షాపు వద్ద ఒక దుప్పటి కోసం ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో సోంపల్లి గ్రామానికి చెందిన కామాడి వీరరాఘవులను(46) అదే గ్రామానికి చెందిన కొప్పాడి శ్రీనివాస్, కొప్పాడి శ్రీను, జగతాని పల్లపు రాజు అను ముగ్గురు వ్యక్తులు తలపై బీరు బాటిల్‌తో కొట్టారు. తీవ్రగాయాలు పాలైన వీరరాఘవులను కుటుంబ సభ్యులు ప్రమాదవశాత్తూ జరిగిన సంఘటనగా బావించి ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ రెండు రోజుల అనంతరం వీర రాఘవులు మరణిం చాడు. కుటుంబ సభ్యులు అతని మృతదేహాన్ని ఖననం చేశారు. కొన్ని రోజుల తర్వాత మద్యం షాపు వద్ద జరిగిన ఘర్షణ కారణంగానే వీరరాఘవులు చనిపోయాడని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 20 రోజుల అనంతరం పోలీసులు వీర రాఘవుల మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉండటంతో వారి కోసం గాలింపు చేపట్టారు. నిందితులకు స్థిరనివాసం, మొబైల్‌నెంబర్ సౌకర్యం లేక పోవడం, వీరు తరచూ హైదరాబాద్ వంటి దూర ప్రాంతా లకు పనుల కోసం వెళ్లి పోవడంతో వీరి ఆచూకీ కనుగొనడం కష్టంగా మారింది. ఏడేళ్లగా పరారీలో ఉన్న నిందితులు సోంపల్లి ఇసుకర్యాంపు వద్ద ఉన్నారని సమాచారం పోలీసులకు అందింది. రాజోలు సిఐ టివి.నరేష్‌కుమార్, ఎస్ఐ బి.రాజేష్‌కుమార్ హెడ్ కానిస్టేబుళ్లు కిషోర్, కోళ్ల వెంకటరమణ, అప్పలరాజు, కానిస్టేబుల్‌కుమార్ చాకచక్యంగా వ్యవహరించి నిం ది తులను మంగళవారం అరెస్టు చేశారు. ఈకేసులో మూ డవ నిందితుడు జగతాని పల్లపు రాజు మరణిం చాడని, మిగతా ఇద్దరిని అరెస్టు చేశామని సిఐ తెలిపారు.

సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలి

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

కోనసీమ సంక్రాంతి సంబరాలు, సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ ఉత్సవాల ను జనవరి 11 నుంచి 13వ తేదీ నిర్వహిస్తారని, వీటినివిజయవంతం చేయాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించా రు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు ఆర్‌డిఒ, పర్యాటక జలవనరులు పోలీస్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. కోనసీమ సంక్రాంతి సంబరాల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్ట ర్ అధ్యక్షతన సమీక్షించారు. జనవరి 11వ తేదీ ఉదయం ఏడు గంటల నుండి ఆత్రే యపురం కాలువ లాకుల నుండి స్విమ్మింగ్ పోటీలు ప్రారంభిస్తున్నారు. ప్రథమ బహుమతిగా రూ.8 వేలు, ద్వితీయ బహు మతిగా రూ.6 వేలు, తృతీయ బహుమతిగా రూ.4 వేలు ప్రకటించినట్లు తెలిపారు. అదే రోజు ఉదయం 9 గంటల నుండి రంగోలి ముగ్గుల పోటీలు ఆత్రేయపురం ప్రధాన రహదారిపై నిర్వహించి ప్రథమ బహు మతిగా రూ.20 వేలు, ద్వితీయ బహు మతిగా రూ. 10 వేలు, తృతీయ బహుమతిగా రూ.5 వేలు ప్రకటించడం జరిగింది. జనవరి 13న మధ్యాహ్నం 12 గంటలకు ఆత్రేయపురం కెనాల్ వద్ద గాలిపటాల పోటీలు ప్రారంభిస్తారన్నారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.6 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.4 వేలు, తృతీయ బహుమ తిగా 3 వేలు ప్రకటించినట్లు తెలిపారు. కోనసీమ సంక్రాంతి సంబరాలు గోదావరి ట్రోఫీ డ్రాగన్ బోట్ ఫెస్టివల్ జనవరి 12, 13 తేదీలలో ఆత్రేయపురం కాలువ లొల్ల లాకులు డౌన్ స్ట్రీమ్ నందు ఉచ్చిలి దేవాలయం నుంచి బ్రిడ్జి వరకు నిర్వహిస్తారన్నారు. ఈ డ్రాగన్ బోట్ ఉత్సవ పోటీల లో కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి సుమారుగా 28 టీములు పాల్గొని అవకాశం ఉంద న్నారు. ఈ పోటీలలో మొదటి స్థానంలో గెలు పొందిన బందానికి రూ.2 లక్షలు, ద్వితీయ స్థానంలో గెలుపొం దిన బృందానికి రూ. లక్ష బహూకరిస్తారన్నారు. ఈ సంక్రాంతి సంబ రాలలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జనవరి 11 వ తేదీ రాత్రి 7 గంటలకు సినీ ఆర్కెస్ట్రా ఆత్రేయపురం హైస్కూల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తారన్నారు. 12 వ తేదీ రాత్రి 7 గంటల నుంచి బాంబ్ సేహరి మ్యూజికల్ కార్య క్రమం ఉంటుందన్నారు. పర్యాటక శాఖ ద్వారా రెండు స్పీడ్ బోట్లు రెండు జెట్ స్పీడ్ బోట్లు రాకపోకలకు అనువుగా జెట్టిని ఏర్పాటు చేయాలన్నారు. శాఖల సమన్వయంతో మూడు రోజులు కార్యక్ర మాలు పర్యవేక్షణ ఇన్చార్జిలను నియమించాలన్నారు. ఈ సంబరాలలో పాల్గొనేందుకు రోజువారీగా వచ్చే పర్యా టకుల సంఖ్యకు అనుగుణంగా పార్కింగ్, మొబైల్ టాయిలెట్లు, పర్యాటకుల ఆరోగ్య భద్రత కై పిహెచ్‌సి వైద్యులతో కూడిన వైద్య శిబిరాలు లాకుల వద్ద హై స్కూల్ వద్ద ఏర్పాటు చేయాలన్నారు. స్పేస్ మీడియా వారు మొత్తం ప్రక్రియను డాక్యుమెంటేషన్ చేసి సమర్పించాలని ఈ డాక్యుమెంట్ ఆధారంగా భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను నిర్దేశించుకుంటామన్నారు. ఆత్రేయపురం వాడపల్లి గ్రామాల విశిష్టత పై ఆడి యో సాంగ్ రూపొందించి సామాజిక మాధ్యమాలలో ప్రమోట్ చేయాలన్నారు. రంగోలి పోటీల లో పాల్గొనేం దుకు ఇప్పటివరకు 100 మంది మహిళలు నమోద యినట్లు తెలిపారు. వచ్చిన అతిథులకు రావులపాలెం సిఆర్‌సి సిరి గార్డెన్స్ తదితర ప్రదేశాల్లో వసతి కల్పించాలన్నారు. కార్యక్రమంలో కొత్త పేట ఆర్‌డిఒ పి.శ్రీకర్, జిల్లా పర్యా టక అధికారి అన్వర్, డిఎస్‌పి ఎ.మురళీమోహన్, ఎంపిడిఒ వెంకటరామన్ మత్స్యశాఖ ఎడి వర్ధన్, జలవరుల శాఖ ఎస్ఇ గోపి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మహేష్ కుమార్

ఎంఎల్ఎ సుబ్బరాజుకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

బాధితులకు న్యాయం చేయాలని వినతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జయలక్ష్మి బ్యాంకులో డిపాజిట్ చేసి మోసపోయిన వారికి న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. సొమ్ము కూడబెట్టుకుని, అవసరానికి అక్కరకు వస్తుందని నమ్మి జయలక్ష్మి బ్యాంకులో డిపాజిట్ చేస్తే, బ్యాంకు అవకతవకలతో తమ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని బాధితులు వాపోయారు. బాధితులు మంగళవారం ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజును క్యాంప్ కార్యాలయం నందు కలిసి తమ వినతిపత్రం అందజేశారు. కష్టపడి సంపాదించిన సొమ్మును బ్యాంకు లీక్ డిపాజిట్ చేస్తే, బ్యాంకు అవకతవకలతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని విన్నవించారు. దీనిపై ఎంఎల్ఎ సుబ్బరాజు స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీనిచ్చారు.

కవిశ్రీ నీలంకు ఘన నివాళి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

స్థానిక బుద్ధ పార్కు ఆవరణలో మంగళవారం చీకురుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కవి కోకిల కవి శ్రీ నీలం 12 వర్ధంతి జరిగింది. తొలుత అంబేద్కర్ విగ్రహానికి, కవి శ్రీ నీలం చిత్రపటానికి ఆర్‌పిఐ అధ్యక్షుడు ఎన్ఎం.రుషి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ నేటి తరం కవులు నీలం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బళ్ళ సత్యనారాయణ, కాశి బాబు జగజీవన్ రామ్, ఎం ఆశీర్వదం, వడ్డి నాగేశ్వర రావు, మానేపల్లి సత్యనారాయణ, గిడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

27న చలో అమలాపురం జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఈనెల 27న కలెక్టరేట్ వద్ద ఈ నెల 27న చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని న్యూ డెమోక్రసీ పార్టీ పిలుపునిచ్చింది. పాతకోట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో చలో అమలాపురం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు వెంటపల్లి భీమశంకరం, పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ మాట్లాడుతూ రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలోనే కొనసాగిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అయితేఈ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సమస్యను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. ప్రజల సౌలభ్యం, పరిపాలనా సౌలభ్యం దృష్ట్యా రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని, రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఈ రెండు కీలక డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 27న 'చలో అమలాపురం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు కూర్మా కొండయ్య, జనిపల్లి ప్రసాద్,, చెల్లె లక్ష్మి, మల్లిడి జార్జి, గుంటూరు సూర్యారావు, చెల్లె రజనీ, పాము బాలమ్మ , నీతిపూడి లక్ష్మి, పచ్చిమాల లలిత కుమారి, దానం కొండ తదితరులు పాల్గొన్నారు.

బుజ్జికి మాతృ వియోగం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

హెచ్ పి గ్యాస్ పార్టనర్ పాత్రుని సత్యనారాయణ మూర్తి (బుజ్జి) తల్లి కామేశ్వరి(80) మంగళవారం మరణించారు. ఠానేలంక గ్రామానికి చెందిన పాత్రుని కామేశ్వరి (80)కి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె భర్త పాత్రుని సోమయ్య (బుల్లబులు). ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఇంటి వద్ద మరణించారు. ఆమె మృతదేహాన్ని స్థానిక ఎంఎల్ఎ సుబ్బరాజు సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

రెడ్డి సుబ్రహ్మణ్యంకు మొక్క అందజేస్తున్న గంధం పల్లంరాజు

రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులను కలిసిన పల్లంరాజు

ప్రజాశక్తి - కొత్తపేట

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులైన గంధం పల్లంరాజు మంగళవారం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎపి బిసి కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ రెడ్డి అనంతకుమారి దంపతులను కొత్తపేటలో వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులను శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు అందజేసి పల్లంరాజు ఘనంగా సత్కరించారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి వారితో చర్చించారు. కార్యక్రమంలో అమలా పురం మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల గణేష్, నాయకులు, పాల్గొన్నారు. పల్లంరాజును రెడ్డి సుబ్రహ్మణ్యం దంపతులు అభినందిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

వెంకన్న ఆలయంలో పూజలు

ప్రజాశక్తి- కపిలేశ్వరపురం

వాకతిప్పలోని శ్రీదేవి భూదేవి సమేత కేశవ స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస వ్రత సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగర భాస్కర వెంకట అంజనీ కుమారాచార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ లక్ష తులసీ దళ పూజలో మహిళలు, యాత్రికులు, ఆలయ ఛైర్మన్ గొడవర్తి వీర వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ వినియోగదారుల వారోత్సవం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం సిటీ

స్థానిక ఆర్ట్స్ కళాశాలలో జాతీయ వినియోగదారుల అవగాహనా వారోత్సవాను నిర్వహించారు. వినియోగదారుల క్లబ్, వాణిజ్య, నిర్వహణ శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో మంగళవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. వినియోగదారుల అవగాహనా ప్రతిజ్ఞ, వినియోగదారుల అవగాహనా ర్యాలీ చేపట్టారు. జిల్లా వినియోగదారుల రక్షణ మండలి సభ్యులు గొట్టిముక్కల అనంతరావు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.

జెసిబితో తుప్పల తొలగింపు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

సమనస కాలువ పక్కనే ఉన్న తుప్పలు పెరగడంతో నీటి ప్రవాహానికి తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో కాలువలో నీరు నిలిచిపోవడంతో చేలకు నీరు అందక, నారుమడులు వేసిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయాన్ని కిత్తన చెరువు నీటి సంఘం అధ్యక్షుడు బండారు వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన పరిస్థితిని పరిశీలించారు. అనంతరం అమలాపురం మండలం మాజీ ఎంపిపి ఎలుబండి వెంకటేశ్వరరావు, అమలాపురం డిసి రాజులపూడి భీముడు, నీటి సంఘం ఒకటవ వార్డు డైరెక్టర్ గుబ్బల సత్య నారాయణ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు సత్తి రాంబాబు, రైతు మామిడిపల్లి సుబ్బ రాజు తదితరులతో కలిసి చర్యలు చేపట్టారు. జెసిబి సాయంతో కాలువలో పడిన తుప్పలను తొలగించారు. రైతులు కృతజ్ఞతలు తెలిపారు

డాక్టర్ డేవిడ్‌రాజుకు సత్కారం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

కూనవరానికి చెందిన పాస్టర్ డాక్టర్ పండు డేవిడ్ రాజు ఇటీవల విదేశాల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని క్రిస్మస్ సందేశాన్నిచ్చారు. అనంతరం ఆయన తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా కూనవరంలో మంగళవారం సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ డేవిడ్‌రాజు, విజయకుమారి దంపతులను సర్పంచ్ ఈశ్వరి సత్యనారాయణ దంపతులు దుశ్శా లు వాలు కప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాస్టర్ పండు ప్రసాద్, సంఘ పెద్దలు పొద్దోకు సత్యానందం, జాలెం శ్రీరామ మూర్తి, వాకపల్లి చిట్టిబాబు, పరమట సింహాద్రి, వడ్డి వేణుబాబు గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమి పూజలో పాల్గొన్న ఎంపీ బోస్ తదితరులు

తోటపేటలో శ్మశాన అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

తోటపేట గ్రామంలో శ్మశాన అభివృద్ధి పనులకు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ బోస్ మాట్లాడుతూ ఎంపీ నిధులు రూ.20 లక్షలతో శ్మశాన అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్, ఎంపిపి అంబటి భవాని, గ్రామ సర్పంచ్ చొప్పెల్ల మంగోజి, వైసిపి నాయకులు డాక్టర్ పివివి.సత్యనారాయణ, పార్టీ గ్రామ అధ్యక్షులు కోట శ్రీని వాసరావు, రెడ్డింసెట్టిశ్రీనివాసరావు, ఎస్‌సి సెల్ నాయకులు గుబ్బల శ్రీనివాసరావు, వార్డు సభ్యులు, ఇళ్ల సూరిబాబు, సద్గురు మూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడి కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - అయినవిల్లి

ముక్తేశ్వరం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో చదువుచున్న అందరి విద్యార్థులకు ఐడెంటి కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించారు. పాఠశాలలోని 450 మంది విద్యార్థులకు ప్రభుత్వం సప్లై చేసిన ఐడి కార్డులు గ్రామ సర్పంచ్ కుడిపూడి శాంతావతి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. అనంతరం పాఠశాలలో గణితానికి సంబంధించి వివిధ ప్రదర్శనను విద్యార్థులు తయారుచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ పెచ్చెట్టి శ్రీనివాసరావు, ఎంపిటిసి సభ్యులు యడ్ల కిరణ్ బాబు, ఉపసర్పంచ్ ఎం.సూర్యప్రకాష్, విద్యాకమిటీ ఛైర్మన్ యడ్లలక్ష్మీ దుర్గ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువలో పూడిక తొలగింపు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

భీమనపల్లి నుంచి భట్టుపాలెం, పాతాళ దిబ్బ, కిత్తన చెరువు వెళ్లే ప్రధాన పంటకాలువ తూడు, చెత్త నిండిపోయి సాగునీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పంట కాలువపై సుమారు 600 ఎకరాలు సాగు జరుగుతోంది. సుమారు ఐదు కి.మీ పొడవున్న ఈ పంట కాలువను చెయ్యేరు సాగు నీటి సంఘం అధ్యక్షుడు యనమదల సత్య బాలాజీ ఆధ్వర్యంలో యంత్రాల ద్వారా పూడిక తొలగించే పనులను చేపట్టారు. మంగళవారం పాతాళ దిబ్బలో జరుగుతున్న పంట కాలువ పూడికతీత పనులను సంఘ అధ్యక్షుడు సత్య బాలాజీ, ఉపాధ్యక్షుడు ఆకుల వెంకటరెడ్డి నాయుడు, డైరెక్టర్లు మంచెం బాబి, ఆకేటి సత్తిబాబు,రైతు ఆకేటి వెంకటేశ్వరరావు పరిశీలించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనల్లో స్థానిక మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు ఎంపికయ్యారని హెచ్ఎం కె.గణ సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్ విద్యార్థులను ఎన్.ప్రవీణ్, పి. సిద్ధార్థ, గైడెన్స్ ఇచ్చిన పివిఎల్ఎన్.శ్రీరామ్‌ను ఎస్‌సిఆర్‌టి-ఎపి డైరెక్టర్ కష్ణారెడ్డి, డిఇఒ పి.నాగేశ్వరరావు, ఉప విద్యాశాఖ అధికారి సూర్యప్రకాష్, డివైఇఒ సుబ్రహ్మణ్యం తదితరులు అభినందనలు తెలిపారు.

టీషర్టులు, క్రీడా సామగ్రి అందజేస్తున్న మండల యుటిఎఫ్ నాయకులు తదితరులు

క్రికెట్ జట్టుకు క్రీడా సామగ్రి అందజేత

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండల ఉపాధ్యాయులు క్రికెట్ జట్టుకు మంగళవారం ప్రధానోపాధ్యాయులు, మండల యుటిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి అందజేశారు. రామచంద్రాపురం డివిజన్ తరఫున ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో విజయాలతో దూసుకుపోతున్న క్రికెట్ జట్టుకు కపిలేశ్వరపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వంగా శ్రీనివాస్, ఎస్‌వి.నాగరాజులు రూ 6 వేలు విలువైన బ్యాట్‌ను, మండల యుటిఎఫ్ రూ.8 వేలు చేసే 16 టీషర్టులు , యుటిఎఫ్ నేత డివి. రాఘవు లు క్రికెట్ చేతి గ్లౌజెస్ అందజేశారు. కొత్తపేటలో జరిగే ఫైనల్‌లో విజయం సాధించి రాష్ట్రస్థాయికి చేరాలని శుభాకాంక్షలు తెలిపారు. యుటిఎఫ్ నాయ కులు ఎంవి.రమణారావు, శీలం సత్యనారాయణ తదితరులు, పాల్గొన్నారు.

భర్తపై బెంగతో భార్య మృతి

ప్రజాశక్తి-కడియం

భార్యాభర్తల మధ్య ప్రేమానుబంధాలు కనుమరుగుతున్న ప్రస్తుత తరుణంలో భర్త మతి చెందాడనే బాధతో వారం రోజులకే భార్య తనువు చాలించింది. ఈ విషాదకర ఘటన మండలంలోని బుర్రిలంక గ్రామ ంలో చోటుచేసుకుంది. శివరామ నర్సరీ అధినేత పాఠంశెట్టి రామా రావు(98) ఈ నెల 15న వృద్ధాప్యంతో మృతి చెందారు. పెద్దకార్యం నిర్వహణకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. అప్పటి నుంచి ఆయన భార్య వెంకటలక్ష్మి(90) భర్త మరణించాడనే బాధతో కుంగిపోయింది. చివరకు మంగళవారం ప్రాణాలు విడిచింది. ఈ దంపతులిద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉండేవారనీ, వారం వ్యవధిలో ఇరువురు తనువు చాలిచడంపై కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. వీరికి ముగ్గురు కుమారులు, ఐదు గురు కుమార్తెలు ఉన్నారు. పదుల సంఖ్యలో మనవరాళ్లు, మనువలు, మునిమనువలు ఉన్నారు.

విద్యుత్ అంతరాయంతో నిలిచిన సేవలు

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని చాగల్లు, నేలటూరు గ్రామాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నెట్‌వర్క్‌లు ఏవీ పనిచేయకపోవడంతో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో సిబ్బంది ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం నాలుగు గంటల తర్వాత విద్యుత్‌ను పునరుద్ధరించడంతో పనులు ప్రారంభమయ్యాయి.

ఇంటింటా పల్స్ పోలియో

ప్రజాశక్తి - నిడదవోలు రూరల్

ఎన్‌టిఆర్ కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో మూడో రోజు ఇంటింటికీ తిరిగి పల్స్ పోలియో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ ఆకుల రామచంద్రరావు, గోన గోపికృష్ణ, ఎఎన్ఎం పాల్గొన్నారు.

IN THE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE: KAKINADA
I.A.340 of 2025, I.A.449/2023, O.S.No.134 of 2023
Between:
Canara Bank,
Nagamallithota Branch, Kakinada, Rep.,by its Chief Manager cum Authorized Officer.
...Petitioner/3rd Party
and
1) Venkata Raj
...Respondent/Plaintiff
2) Raja Mukarjee
...Respondent/Defendant
R2) Raja Mukarjee
aged 50 years, Plot No.5, Road No.2, Opposite Subha Niketan School, Ramanayyapeta, Kakinada Rural Mandal.
In the above matter the petitoner filed this petition against you. The Hon'ble court pleased to order notice to you for appearance either personally or through Advocate on 20-1-2026 at 10.30 a.m. Otherwise the matter will be disposed off in your absence.
G.S.M.N. SWAMY, B.Com, B.L.,
G.A.S.S. JYOTHI, B.L., Advocates,
#8-24-6, BF-1, KAKINADA - 4.
Cell: 9866191397

IN THE COURT OF THE HON'BLE 8th ADDITIONAL DISTRICT JUDGE AT RAJAHAMAHENDRAVARAM, E.G.DISTRICT
M.V.O.P.No.685/2022
Between:-
Thota Veeramani and 4 Others ...Petitioners
and
Bandaru Krishna Murthy and 2 Others ...Respondents
R-2. Nandyala Manikanta S/o. N.Sambasiva Rao, Aged.46 years, Hindu,Male,Owner of Bus Bearing reg. No. AP 07 TN 3245, R/o. D.No.32-11/4-6, Kanchana Complex, Mogala Rajapuram, Jammi Chettu Center, Vijayawada, Krishna District, Vijayawada- 520010 - Vijayawada DMC- Cell: 7995673458.
The 2nd respondent mentioned above may take notice that the above M.V.O.P. filed by the petitioner claiming compensation under M.V. Act, is posted to 30-12-2025 for service of notice to the said 2nd respondent by way of paper publication and hence the 2nd respondent may take notice that they have to attend the Court at 10.30 A.M. on 30-12-2025 and if he fails to attend the court on the said day, he will be set-exparte and the case will be proceeded further in his absence.
(Sd/SRI.C.RAMA KRISHNA)
Advocate for the petitioner.
Rajamahendravaram,
Dt.23-12-2025.

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టు రాజమహేంద్రవరం
(మైనరు ఆడారి మానస వయస్సు 12 కొరకు)
G.W.O.P.128/2025
Between:-
1. Adari Mani W/o. Adari Veerababu, Hindu, aged 37year, R/o.D.No.2-223, Modhakondamma Temple Street, MainRoad, Korukonda Mandal, E.G.Dt.
2. Adari Manasa D/o.Adari Veerababu, Hindu aged 12years, R/o.D.No.2-223, Modhakondamma Temple Street, MainRoad, Korukonda Mandal, E.G.Dt.
...పిటీషనర్స్
And
Nill ...రెస్పాండెంట్స్
పై నంబరు గార్డియన్ గ్రంథంలో ఆడారి వీరబాబు గారి కుమార్తె అయిన ఆడారి మానస మైనరు అయినందున పిటిషనర్ ఆడారి మణి గారిని గార్డియన్‌గా నియమించమని మరియు మైనరు యొక్క అభివృద్ధి, చదువు, కొరకు ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని తనఖా పెట్టుటకు అనుమతులు కోరుచూ దాఖలు చేసిన G.W.O.P. లో ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నయెడల ది.12-1-2026 ఉదయం 10.30ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరైమీ యొక్క అభ్యంతరములు తెలుపవలసిందిగా యావ న్మందికి తెలియజేయడమైనది.
మైనరు యొక్క ఆస్తి వివరములు
తూర్పుగోదావరి జిల్లా, కోరుకొండ మండలం శ్రీ కోరుకొండ సబ్‌రిస్ట్రారు వారి ఆఫీసు పరిదిలో చేరిన శ్రీరంగపట్నం గ్రామపంచాయితీ ఏరియాలో చేరిన శ్రీరంగపట్నం గ్రామం తాలూకు గ్రామకంఠం రి.స.నెం.240రు లో డోరు నెం.2-227 రు గల ఇంటికి సమీపమున గల మా తాలుకు చ.గ.121.8లు లేక చ.మీ.102.312ర్లు ఖాళీ నివేశన స్థలమునకు కొలతలు, హద్దులు. తూర్పు: అ58.6లు, పంచాయితీ రోడ్డు, దక్షిణం : అ19లు పంచాయితీ రోడ్డు, పడమర : అ60లు, యల్లపు నూకరాజు గారి ఇల్లు, ఉత్తరం: అ18లు, పంచాయితీ రోడ్డు. సదరు హద్దులు మధ్య చ.గ.121.8లు ఖాళీ నివేశ్నస్థలమునకు అందలి యావత్తు ఈజిమెంటు హక్కులు, మార్గపు హక్కులతో సహా.
యిన్నమూరి బాలసుబ్రహ్మణ్యం
అడ్వకేట్,
కోటగుమ్మం
రాజమండ్రి
రాజమండ్రి
23-12-2025

IN THE COURT OF IV ADDL. DISTRICT JUDGE EAST GODAVARI :: KAKINADA
G.W.O.P. No : 114/2025
Between :
Petitioner: గుడిమెట్ల సూర్యనారాయణరెడ్డి
మరియు
Petitioner :
ప్రకటన
యిందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు గంధములో పిటీషన్ షెడ్యూల దాఖలా ఆస్తిలో మైనర్రు అయిన గుడిమెట్ల నవ్యశ్రీ, గుడిమెట్ల అమృతల తాలూకు వాటాను మైనర్స్ లబ్దికొరకు అమ్ము కొనుటకు పర్మిషన్ యిప్పించవలసినదిగా కోరుచూ పిటీషనర్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. అందుపై ఎవ్వరికైనా అభ్యంతరములు ఉన్నయెడల ది.06.01.2026 సం॥రం॥ తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం గం॥10:30లకు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వార గాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపరుచుకొనవలెను యిందుమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలాస్తి వివరములు:-
ఏ-షెడ్యూలు:- ప్రస్తుతం కాకినాడ జిల్లా, పూర్వం తూ॥గో॥జిల్లా, కాకినాడ సబ్‌రిజిస్ట్రార్ వారి పరిధిలోని కాకినాడ నగరం తాలూకు రెవెన్యూ బ్లాక్ నెం.43, మార్కెట్ వీధి, డో.నెం:43-3-27, గల 1003.77చ॥గ॥ స్థలమునకు హద్దులు :తూర్పు : శ్రీ లలితసాయి బాలాజీ కన్స్ట్రక్షన్స్ వారి ఆస్తి, ఉత్తరం: చలువాది వారి ఆస్తి, పడమర: కాంపౌండ్ వాల్, దక్షిణం: శ్రీ లలితసాయి బాలాజీ కన్స్ట్రక్షన్స్ వారి ఆస్తి మరియు పురం వారి ఆస్తి.
బి-షెడ్యూలు:-ఐటమ్ నెం.1, ప్లాటు నెం.101, శ్రీ లలిత ఎన్‌క్లేవ్ 2 బెడ్రూమ్స్, ఆర్.సి.సి.ప్లాటు, గ్రౌండుఫ్లోర్, 1100 చ॥అ॥, తూర్పు: శూన్యకాశం, పడమర:కామన్ కారిడార్, ఉత్తరం: జాయింటు గోడ, దక్షిణం: శూన్యకాశం
యీ హద్దుల మధ్య చ.గ.44.35లకు అనిర్దిష్టపు ఎ-షెడ్యూలు ఆస్థి.
ఐటమ్ నెం.2, ప్లాటు నెం.202, శ్రీ లలిత ఎన్‌క్లేవ్ 2 బెడ్రూమ్స్ ఆర్.సి.సి.ప్లాటు, ఫస్టుఫ్లోర్ 1100చ॥అ॥ తూర్పు: ప్లాటు నెం.201, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ప్లాటు నెం.203, దక్షిణం: శూన్యకాశం
యీ హద్దుల మధ్య చ.గ.44.35లకు అనిర్దిష్టపు ఎ-షెడ్యూలు ఆస్థి.
ఐటమ్ నెం.3, ప్లాటు నెం.303, శ్రీ లలిత ఎన్క్లేవ్, 2 బెడ్రూమ్స్ ఆర్.సి.సి.ప్లాటు, సెకండ్ ఫ్లోర్ 1100 చ॥అ॥ తూర్పు: స్టేర్కస్, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యకాశం, దక్షిణం: ప్లాటు నెం.302
యీ హద్దుల మధ్య చ.గ.44.35లకు అనిర్దిష్టపు ఎ షెడ్యూలు ఆస్థి.
ఐటమ్ నెం. 4, ప్లాటు నెం. 404, శ్రీ లలిత ఎన్క్లేవ్ 2బెడ్రూమ్స్ ఆర్.సి.సి. ప్లాటు, ధర్డ్‌ఫ్లోర్ 1100 చ॥అ॥. పడమర: స్టేర్ కేస్, తూర్పు: శూన్యకాశం, దక్షిణం: ప్లాటునెం.401, ఉత్తరం: శూన్యకాశం
యీ హద్దుల మధ్య చ.గ. 44.35 లకు అనిర్దిష్టపు ఎ షెడ్యూలు ఆస్థి.
యీ హద్దుల మధ్య గల ప్లాటు నెం. 101, 202, 303 మరియు 404కు ప్లాటులలో మైనర్ తాలూకు వాటా సమస్త యీజిమెంటు హక్కులుతో సహా.
KAKINADA
18.12.2025
పిటీషనర్ తరుపు న్యాయవాది
K.B. Pratap Kumar
G.SRINIVASA KUMAR
Advocates, KAKINADA - 534 211
Cell No: 9440133719
9848036321

10వ తరగతి ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది
కాకినాడ జిల్లా రౌతులపూడి మండలం, S.పైడిపాల గ్రామానికి చెందిన పోలోజు వరహాలబాబు S/o.శ్రీను కాకినాడ నుండి రౌతులపూడికి వచ్చే క్రమంలో మార్గ మధ్యలో ఒరిజినల్ డాక్యుమెంట్ అయిన 10వ తరగతి (Marks list) సర్టిఫికెట్ పోయినది. కావున ఎవరికైన దొరికినచో నా ఫోన్ నెంబరుకు తెలపగలరు.
పోలోజు వరహాలబాబు
సెల్‌నెం.7680937614

పాస్‌పోర్టు పోయినది
నిడదవోలు మండలం, శెట్టిపేట గ్రామం, డి.నెం.5-137, కాపురస్తులు, బయ్యే సురేంద్ర తండ్రి: వీరన్న అను నాయొక్క వైట్ కలర్ ఎమర్జన్సీ పాస్‌పోర్టు నెం.X472188 ది.24.10.2025న తేదీన జిరాక్స్ తీయించుకొను నిమిత్తం శెట్టిపేట గ్రామం నుండి నిడదవోలు వెళుచుండగా దారి మార్గంలో పడిపోయినది. ఎంత వెతికినా దొరకలేదు. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.
బయ్యే సురేంద్ర తండ్రి: వీరన్న
ఫోన్: 8978557166

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది
తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం కోరుమామిడి గ్రామ కాపురస్తులు ప్రత్తిపాటి దయమణి W/o. దేవసహాయం అనే పేరుతో పాస్‌పోర్టు ఉంది. పాస్‌పోర్టు నెంబరు W 5292736 Dt.19-10-2022 తీసుకోవడం జరిగింది. నేను నిడదవోలు నుండి రాజమండ్రి RTC బస్‌లో వెళ్ళు తుండగా బేగ్‌లో నుండి నా ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినవి. దొరికిన వారు ఈ అడ్రస్‌కు తెలియచేయగలరు.
ప్రత్తిపాటి దయమణి
W/o. దేవసహాయం,
కోరుమామిడి, నిడదవోలు మండలం
తూ॥గో॥జిల్లా, సెల్.8374591538

పాస్‌పోర్టు పడిపోయినది
కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం, కాకినాడ సిటీ, అశోక్ నగర్, సాయిబాబా గుడివీధి, సంతోషి అపార్ట్‌మెంట్, డో.నెం.67-2-4/S-7రు కాపురస్తులు సూరత్తు శివనాగ శేషాద్రి గారి కుమారుడు సూరత్తు వెంకట స్వామి త్రిషాల్ అను నేను యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, నా యొక్క పాస్‌పోర్ట్ నెం.K5111733, తేది 18-06-2012 కలది నేను పాస్‌పోర్టు రెన్యువల్ నిమిత్తం ది.17-12-2025 తేదీన మా ఇంటి నుండి రామకృష్ణారావుపేటలోని రమణ ట్రావెల్స్‌కు వెళ్ళి తిరిగి సర్పవరం జంక్షన్ మీదుగా మా ఇంటికి వచ్చుచుండగా మార్గ మధ్యలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు పడిపోయినది. ఎంత వెతికినను కనిపించలేదు. కావున ఈ పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రసుకు తెలియజేయగలరు.
సూరత్తు వెంకట స్వామి త్రిషాల్
డో.నెం.67-2-4/S7, సంతోషి అపార్ట్‌మెంట్స్
అశోక్‌నగర్, కాకినాడ సిటీ, సెల్: 8143656789

పేరు మార్పు
తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, మద్దూరులంక, వాడపల్లి గ్రామ కాపురస్తులు బొలిశెట్టి చిట్టి గణేష్ గారి భార్య బొలిశెట్టి శ్రవణజ్యోతి అనే నేను నా వివాహమునకు ముందు నాపుట్టింటి ఇంటిపేరుతో నా పేరు దూడల శ్రవణజ్యోతి అయి ఉన్నది. నా వివాహం అయిన దర్మిలా నా ఇంటి పేరు దూడల శ్రవణజ్యోతి నుండి బొలిశెట్టి శ్రవణజ్యోతిగా మారినది. పైన తెలిపిన విధంగా దూడల శ్రవణజ్యోతి మరియు బొలిశెట్టి శ్రవణజ్యోతి ఈ రెండు పేర్లు నాకు సంబంధించినవే వేరే ఏ ఒక్కరికి సంబంధించినవి కావు. ప్రస్తుతం నా పేరు బొలిశెట్టి శ్రవణజ్యోతి అయివున్నది. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా నాపేరు బొలిశెట్టి శ్రవణజ్యోతి గానే కొనసాగిస్తాను.